జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :154 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 13 మార్చి 2026









## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక

క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్

ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక




## మన విదేశాంగ విధానం అమెరికాకు తకాట్టు

ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా పెత్తనం ఏంటి

ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో దొరికి పోవడంతోనే అమెరికాకు దాసోహం

లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు




## దేశంలో ఇంధన కొరత లేదు

తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయి

రిఫనరీలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి

ఎలాంటి సంక్షోభాన్ని అయినా ఎదుర్కొంటాం

లోక్‌సభలో కేంద్రమంత్రి హర్దీప్ పురి సింగ్ ప్రకటన

మంత్రిని హేళన చేస్తూ ఎన్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావనతో గందరగోళం

# జగన్ హయాంలో పెట్టుబడిదారుల పరార్



నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి

రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చే యత్నం

జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు

సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం

రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

అమరావతి: నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమేనని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## ఆనాడు ఒక్కడినే..ఈనాడు కోట్లాదమందికి అండ

నల్లకాలువ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు పార్టీ స్థాపన

కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిండుగా ఉంది

పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్




## అర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయండి




భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాల్సిందే

ఇళ్లు, భూమలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వండి

ఆ తరవాతే స్టీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయాలి

సిఎం చంద్రబాబుకు సిపిఎం కార్యదర్శి లేఖ




## 16నుంచి ఒంటిపూట బడులు

ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ

# క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ



విశాఖలో సంస్థ ఏర్పాటుపై చర్చలు

విశాఖ టిడిపి ఆఫీస్‌లో లోకేశ్ ప్రజాదర్బార్

విశాఖపట్నం: క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కులో హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు. అలాగే విశాఖ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఐటి సంస్థలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని అన్నారు. ఇకపోతే మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం జిల్లాలో గురువారం పర్యటించారు. విపలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 83వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. లోకేశ్ దృష్టికి ప్రజలు పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని



## ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణాకు ఐకాన్

సిలికాన్ వ్యాలీలో పనిచేస్తున్న మెజారిటీ ఇంజినీర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే ఎదిగిన వారు అని,అంతే గాకుండా గల్లీ నుండి డిల్లో స్థాయికి ఎదిగిన నేతలు,క్రీడాకారులు,ఉన్నత పదవులు చేపట్టిన వారి అడుగులు ఇక్కడి నుండే మొదలు అయ్యాయని ఆయన చెప్పారు. అటువంటి విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలుచోవడమే కాకుండా విద్యార్థులు చేసిన త్యాగాలు ఇక్కడ ప్రస్తావనర్హమే అని భావిస్తున్నానని ఆయన చెప్పారు.




1000 కోట్లతో అభివృద్ధికి రూట్ మ్యాప్

నిధులు మంజూరు చేయడం అభినందనీయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ ప్రత్యేక ధన్యవాదాలు

## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి

ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు

# ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణాకు ఐకాన్

హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక ఐకాన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అటువంటి విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలో ఉండడం మనకెంతో గర్వకారణమని ఆయన చెప్పారు.
ఇంతటి పేరెన్నికగన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని తాను కాంక్షిస్తున్నానని ఆయన చెప్పారు. గురువారం ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విభాగంలో ఆయన నిర్మాణ్-26 సాంకేతిక సదస్సును ప్రారంభించారు. సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1917 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు.అందుకు కొనసాగింపుగా 1929 లో విశ్వవిద్యాలయం సౌజన్యంతో ప్రారంభం అయిన ఇంజినీరింగ్ కళాశాల యావత్ భారతదేశంలోనే అత్యంత ప్రాశస్త్యమైన కళాశాలలలో ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం అభివృద్ధికీ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 1,000 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు.అంతర్జాతీయ స్థాయిలో ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అని అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో అవసరమైన అధ్యాపకుల భర్తీ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో చర్చించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇక్కడి నుండి ఎంతో మేధో సంపద ఉత్పత్తి అయిందని ఆ



మేధస్సు ప్రపంచ స్థాయిలో అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సిలికాన్ వ్యాలీలో పనిచేస్తున్న మెజారిటీ ఇంజినీర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే ఎదిగిన వారు అని,అంతే గాకుండా గల్లీ నుండి డిల్లో స్థాయికి ఎదిగిన నేతలు,క్రీడాకారులు,ఉన్నత పదవులు చేపట్టిన వారి అడుగులు ఇక్కడి నుండే మొదలు అయ్యాయని ఆయన చెప్పారు. అటువంటి విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలుచోవడమే కాకుండా విద్యార్థులు చేసిన త్యాగాలు ఇక్కడ ప్రస్తావనర్హమే అని భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో కుడా భాగస్వామ్యం కావాలని ఆయన ఉద్బోధించారు. ఇంజినీరింగ్ విభాగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీరింగ్ విభాగం ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. నిజాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి భారీ ప్రాజెక్టులతో పాటు ఎస్.ఎల్.బి.సి, దేవాదుల వంటి ఆధునిక ప్రాజెక్టులు ఇంజినీరింగ్ ప్రతిభకు అద్దం పడుతున్నాయన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగము విద్యార్థులకు ప్రాక్టికల్స్ పాఠాలుగా ఉపయోగ పడుతాయని ఆయన చెప్పారు. భవిష్యత్లో స్థిరమైన అభివృద్ధి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, జలవనరుల సమగ్ర నిర్వహణ తో పాటు చెక్ డ్యామ్ ల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంజినీర్లు ప్రాజెక్టుల నిర్మాణాలకు మాత్రమే పరిమితం కాకుండా వాటి భద్రత,నిర్వహణ బాధ్యతలు కుడా ఇంజినీర్లకు ఉంటాయన్నారు. నిర్మాణ్-26 వంటి సాంకేతిక సదస్సులు విద్యార్థులకు పరిశోధన,సృజనాత్మక తాను పెంపొందించే వేదికలని ఆయన చెప్పారు. మన నిర్మాణాలు కేవలము కట్టడాలకే పరిమితము కాకుండా ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు దోహద పడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధించారు.

# మన విదేశాంగ విధానం అమెరికాకు తకాట్టు

న్యూఢిల్లీ: భారత విదేశాంగ విధానన్ని మోడీ అమెరికాకు తకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపోయాయి. ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్స్టీన్ ఫైళ్ల ప్రభావం ఎల్పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్స్టీన్తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్స్టీన్ అంటూ లోక్సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు. ఇరాన్, అమెరికా - ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా - ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హోర్ముజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు. గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చేయ్యారా? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు. భారత్ వంటి
పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్స్టీన్తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు.

## 16నుంచి ఒంటిపూట బడులు

**ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యధావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.?

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

ముంబై:పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్ను దాటి భారత్కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మూజ్ అంతరాయాలతో భారత్లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్లాంగ్ సూయెజ్మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్ను ఎప్పుడూ యాక్టివ్గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

## అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా

**ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు**

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల పై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును కలిసి వినతి పత్రం అందచేశారు.ప్రభుత్వ తీరు వల్ల బెన్ఫిట్లు, పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని , వందల సంఖ్యలో అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బులు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు, అందాల పోటీల కోసం వందల కోట్లు, తన సోకుల కోసం నిర్వహించే ఫుట్బాల్ మ్యాచ్కు 100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు, వివిధ రాష్ట్రాల్లో వందల కోట్లతో పత్రిక ప్రకటనలు ఇచ్చే రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 98 వేల కోట్లకు టెండర్లు పిలిచారని, బడా కాంట్రాక్టర్లకు 40 వేల కోట్లు చెల్లించారని , కానీ ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, బెనిఫిట్స్ కోసం మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కమిషన్లు రావు కాబట్టి వీరికి బకాయిలు చెల్లించడం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు.

## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

హైదరాబాద్: 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని



సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం అని తెలిపారు. జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఏఐ వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్, శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడు ఒక్కడినే..ఈనాడు కోట్లాదమందికి అండ

అమరావతి:పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ చెప్పారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు. 'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలో నూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలదని అన్నారు. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇంకా వైయస్సార్ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. వైయస్సార్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ?

# దేశంలో ఇంధన కొరత లేదు




న్యూఢిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ దేశంలో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో గురువారం ఎల్పీజీ అంశంపై లోక్సభలో వాడీవేడి చర్చ జరిగింది. చర్చలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎప్స్టీన్ ఫైళ్ల ప్రస్తావన తీసుకురావడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అయితే ఇంధన కొరతపై కేంద్రమంత్రి నిరసనల మధ్యే తన ప్రకటన చేశారు. భారత్లో ఇంధన కొరత లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన సరఫరాలో ఎలాంటి కొరత లేదని చెప్పారు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజలు ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ లభ్యతపై ఆందోళన నెలకొనడంతో కేంద్ర మంత్రి లోక్సభలో మాట్లాడారు. 'ఆధునిక ఇంధన చరిత్రలో ప్రపంచం ఇలాంటి క్లిష్ట సమయాన్ని మునుపెన్నడూ ఎదుర్కోలేదు. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం సురక్షితమైన సరఫరాలను సమకూర్చుకుంది. హర్మూజ్ సంక్షోభంతో భారత్కు సంబంధం లేదు. హర్మూజ్ జలసంధి భారత్కు తెరిచారు. ప్రధానమంత్రి చర్చలతో పరిస్థితులు సర్దుకుంటున్నాయి' అని హర్దీప్ సింగ్ తెలిపారు. ఎలాంటి సంక్షోభం తలెత్తినా ఎదుర్కొనేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందని చెప్పారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి వివరించారు. సిలిండర్ల సరఫరాలో ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. సిలిండర్ బుకింగ్కు నగరాల్లో 25 రోజుల వ్యవధి, గ్రామాల్లో 45 రోజుల వ్యవధి అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎల్ఎన్జీ కార్గోలు దాదాపు ప్రతిరోజూ ప్రత్యామ్నాయ సరఫరా రూట్లలో ఇండియాకు వస్తున్నాయని తెలిపారు. ఒకవేళ ఘర్షణలు సుదీర్ఘకాలం కొనసాగినప్పటికీ తగినంత గ్యాస్ ఉత్పత్తి, సరఫరా ఏర్పాట్లు చేయగలిగే స్థితిలో ఇండియా ఉందని అన్నారు. గృహాలు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. రిఫైనరీలకు తగిన ఆదేశాలు ఇవ్వడం ద్వారా గత ఐదు రోజులుగా 28 శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెరిగినట్టు హర్దీప్ సింగ్ పురి తెలిపారు. లక్షలాది భారతీయ కుటుంబాల వంటిళ్లలో ఎలాంటి కొరత లేకుండా చూసేందుకు మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, డొమిస్టిక్ సప్లయ్కు పూర్తి భరోసా ఉందని చెప్పారు. ప్రధాని మోదీ చర్చల వల్ల పరిస్థితులు సర్దుకుంటున్నాయి. పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ సరఫరాలో ఎలాంటి కొరత లేదు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. గృహ వినియోగ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు లేవు. 60 శాతం ఎల్పీజీని మనం గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. సిలిండర్ల సరఫరాలో ఆస్పత్రులు,
విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. సిలిండర్ బుకింగ్కు నగరాల్లో 25, గ్రామాల్లో 45 రోజుల గడువు విధించాం.

## అర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయండి

అమరావతి:ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయకుండా అర్సెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్కి భూమి పూజ నిర్వహించవద్దని కోరుతూ సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి లేఖ రాశారు. వైజాగ్ - చెన్నై ఇండిస్టియల్ కారిడార్ పరిధిలో భూసేకరణలో నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పూర్తి పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేఖలోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మార్చి 23న ఆర్సెల్ మిట్టల్ - నిప్పన్ స్టీలు ప్లాంటుకు భూమిపూజ జరపనున్నట్లుగా మీరు ప్రకటించారు. కాని ఆ ప్రాంతంలో భూ నిర్వాసితుల సమస్యలు ఇంకా పెండింగ్లో ఉన్నాయి. వాటిని మీ దృష్టికి తెస్తున్నాము. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, అమలాపురం, డి.ఎల్.పురం ఐదు పంచాయతీల పరిధిలో 11 గ్రామాల నుండి 5,500 ఎకరాల భూమి రైతుల నుండి బలవంతంగా ప్రభుత్వం సేకరించింది. ఈ సందర్భంగా నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ఇవ్వాల్సిన పరిహారం మరియు ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదు. అందులో 2,100 ఎకరాల భూమినే స్టీల్ ప్లాంటుకోసం అర్శెల్మిట్టల్కు ఇచ్చారు. కానీ న్యాయం జరగని రైతుల, కూలీల, వృత్తిదారుల సమస్యలు మీ దృష్టికి వచ్చినట్లుగా లేవు. సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ఇల్లు నిర్మించుకోవడానికి సమయం ఇవ్వకుండా, ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఆగమేఘాలమీద ఇళ్ళు నేలమట్టం చేసి నిర్వాసితులను నడిరోడ్డుపై నెట్టివేయడం సరైందేనా? మానవతా దృక్పథంతో ఆలోచించమని కోరుతున్నాము. స్పీడ్ ఆఫ్
డూయింగ్ బిజినెస్లో భాగంగా ముందుగా భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను అత్యవసరంగా
పరిష్కరించాలని కోరుతున్నాము' అని లేఖలో పేర్కొన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు, నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని, ఆర్.కార్డులు ఇవ్వాలని, జిరాయితీ భూములతో సమానంగా డి-ఫారం సాగు భూములకు కూడా పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని కోరారు.

# బద్వేల్ పట్టణంలో పరిశుభ్రత, భద్రత, అభివృద్ధి మా ధ్యేయం

**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత ప్రజల భద్రతే తమ ముఖ్య లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి గురువారం తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారుఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి పి. నారాయణని కలిసి బద్వేల్ మున్సిపాలిటీకి అవసరమైన నిధులు తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అమృత్ పథకం కింద సుమారు ?120 కోట్ల వ్యయంతో బద్వేల్ పట్టణంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. అదేవిధంగా నాగుల చెరువు సుందరీకరణ కోసం కూడా ప్రత్యేకంగా నీటి వనరులు తీసుకురావడం జరిగిందని వివరించారు.అలాగే పట్టణంలో ఎప్పుడూ లేనివిధంగా సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ప్రజలు నివసించే ప్రాంతాల్లోనే రోడ్లు వేయాలనే సంకల్పంతో ప్రజల సమస్యలను గుర్తించి వార్డ్ వారీగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో డ్రైనేజ్ వ్యవస్థ కు 32 కోట్ల నిధులు మంజూరు కోసం డీఆర్ ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి తయారు చేస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బద్వేల్ పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం మొత్తం 120 కోట్లకు పైగా వ్యయంతో పనులు చేపట్టడం జరిగింది.వార్డ్ వారీగా అంచనా వ్యయం (లక్షల్లో):

1వ వార్డు -- 4.52
3వ వార్డు -- 20
4వ వార్డు -- 16
6వ వార్డు -- 20
7వ వార్డు -- 6.5
9వ వార్డు -- 10
10వ వార్డు -- 108.7
11వ వార్డు -- 26.11
12వ వార్డు -- 20
13వ వార్డు -- 9
14వ వార్డు -- 15
15వ వార్డు -- 15
16వ వార్డు - 16
17వ వార్డు -- 15
18వ వార్డు -- 3.5
19వ వార్డు -- 10
20వ వార్డు -- 20
21వ వార్డు -- 23.7
22వ వార్డు -- 51.7
23వ వార్డు -- 20
24వ వార్డు -- 44
25వ వార్డు -- 37.1
26వ వార్డు -- 28
28వ వార్డు -- 43.97
29వ వార్డు -- 9
32వ వార్డు -- 146.5
33వ వార్డు -- 23.87
34వ వార్డు -- 15
35వ వార్డు -- 20

పట్టణంలోని అన్ని వార్డులకు సమానంగా అభివృద్ధి చేరేలా ఈ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ నిధులు తీసుకువచ్చి బద్వేల్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో తీసుకువస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ మరియు వార్డ్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# రూ.4 లక్షల కల్తీ మిరపకాయ పొడి పట్టివేత?

**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రూ.4 లక్షల కల్తీ మిరపకాయ పొడి పట్టివేతవరంగల్ ఏనుమాముల పీఎస్ పరిధిలోని సాయి సిద్ధార్థ్ ఇండస్ట్రీ మిరపకాయల పొడి- గ్రైండింగ్ వర్క్స్ పై దాడి జరిగింది. ఈ దాడిలో నిందితుడి వద్ద నుంచి రూ.4 లక్షల విలువైన మిరపకాయ పొడి స్టాక్ ను టాస్కోర్స్ స్వాధీనం చేసుకుంది. నిందితుడు బీర్తి సురేశ్ ను స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు ఏనుమాముల పోలీసులకు అప్పగించినట్లు టాస్కోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

# కోటలో రూ.44, 307 విలువైన పొగాకు ఉత్పత్తుల పట్టివేత.?

**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కోటలో రూ.44, 307 విలువైన పొగాకు ఉత్పత్తుల పట్టివేతవరంగల్ తూర్పుకోటలో పోశాల జగదీశ్వర్ అనే వ్యక్తి నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ చేసి, పాన్ షాపులు, కిరాణా షాపుల్లో విక్రయిస్తున్నట్లు మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు. హనుమాన్ జంక్షన్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు జగదీశ్వర్ అనుమానాస్పదంగా కనిపించడంతో, అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ.44,307 విలువైన పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేశారు.

# యుద్ధం సాకుతో జరుగుతున్న బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




సరసమైన ధరలకు వంటగ్యాస్, ఇతర సరుకులు అందించాలి:సిపిఎం ఆత్మకూరు :ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ దాడి తర్వాత లాభాపేక్షతో బడా వ్యాపారస్తులు సాగిస్తున్న బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టి సరసమైన ధరలకు వంటగ్యాస్, ఇతర సరుకులు అందించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, వీరన్నలు మాట్లాడుతూ వంటగ్యాస్ ధర పెరగడంతో పాటు బ్లాక్ మార్కెటింగ్ వల్ల సిలిండర్లు దొరకని కారణంగా దేశమంతటా నగరాలు, పట్టణాల్లో హోటళ్లు మూతపడడం లేదా కొన్ని రకాల వంటకాలు లభించడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే సాధారణమైన తోపుడుబండ్లు, చిన్న చిన్న హోటళ్ల నిర్వాహకుల బతుకులు బజారున పడతాయి. అసంఘటిత కార్మికులు, చిరుద్యోగులకు లభించే టీ, టిఫిన్, భోజనం సరసమైన ధరకు దొరక్కుండా పోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఈలోగా వాటి ధరలు అమాంతం పెరిగిపోతాయి. వంటగ్యాస్ కొరత మూలంగా ఆహార లభ్యత మొదలు ఉపాధి వరకు వివిధ రూపాల్లో సమాజంపై దుష్ప్రభావం పడుతుంది. ఇప్పటికే గృహ వినియోగదారులు సిలిండర్ కోసం బుక్ చేస్తుంటే తగిన స్పందన ఉండడం లేదు. ఇంతకుముందు బుక్ చేసిన వారికి కూడా ఐదారు రోజులైనా గ్యాస్ బండ రావడం లేదు. ఇళ్లలో, మార్కెట్లలో ఇటువంటి సమస్యలు ఏర్పడుతుండగా వ్యవసాయ రంగానికి కూడా ఎరువుల లభ్యత సమస్యగా మారనుంది. గ్యాస్ కొరత రాకుండా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలి. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలనంతరం పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయని వార్తలు వస్తున్నాయి. దాంతో సరుకు రవాణా, ప్రజా రవాణా కూడా భారమవుతాయి. గల్ఫ్‌కు ఎగుమతులు ఆగిపోయిన దృ ష్ట్యా గుడ్లు, పండ్లు, బియ్యం, ఆక్వా, గ్రానైట్ తదితర సరుకులు నిల్వపడిపోతున్నాయి. వ్యాపారస్తులు రైతుల నుండి వీటిని ధరలు తగ్గించి కొటున్నారు. ఇరాన్ పక్కనే ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హర్మూజ్ మూత లేదా ఆంక్షల వల్ల ఎగుమతి, దిగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. దీన్ని సాకుగా చూపి బడా వ్యాపారస్తులు, మిల్లర్లు ధాన్యం, అరటి సహా పండ్లు తదితర వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గించేస్తున్నారు. ఎగుమతులు సజావుగా సాగడానికి యుద్ధం ఆటంకమవుతుంది. రైతులకు, వినియోగదారులకు రక్షణ కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం బడా వ్యాపారస్తుల కొమ్ముకాస్తోంది. ఈ పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం యుద్ధాన్ని సాకుగా చూపుతోంది. ఇరాన్ పై యుద్ధానికి తెగబడింది, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు మూల కారణం ముమ్మాటికి అమెరికా ఇజ్రాయిల్ లే! ప్రధానిపై ఒత్తిడి తేవాలని కోరుతున్నాం.

# సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఫేక్ డాక్టర్.?

**పేషెంట్ కు మత్తు ఇంజక్షన్ ఇచ్చి పది తులాల బంగారంతో పరార్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ హల్ చల్ చేసింది. పేషెంట్ కు ట్రీట్మెంట్ ఇవ్వలంటూ రూంలోకి వచ్చిన యాప్రాన్ వెసుకున్న ఓ మహిళ,

వారి కుటుంబీకులందరిని బయటకు పంపి,పేషేంట్ కు స్పృహ లేకుండా చెసి పది తులాల బంగారం తో ఉడాయించింది. దీంతో విషయం గమనించిన పేషేంట్ బంధువులు ఆసుపత్రి యజమన్యనికి ఫిర్యాదు చెయగా,వచ్చిందేవరో తమకు తెలియదని చెప్పారు యాజమాన్యం..

హాస్పిటల్ యాజమాన్యం సమాధానంతో షాక్ కి గురైన పేషెంట్ బంధువులు మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు. ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన సుధరాణి అనే మహిళ అనార్యోగంతొ ఆసుపత్రిలో చెరింది.

డిశ్చార్జ్ చెసె సమయంలో, సుధరాణి ఉన్న గదిలోకి ఓ మహిళ యాప్రాన్ వెసుకోని వచ్చింది. పేషేంట్ బంధువులను బయటకు వెళ్ళమంటూ సూచించడంతో వారంత బయటకు వెళ్లారు.

యాప్రాన్ వెసుకోని వచ్చిన మహిళ బయటకు వెళ్ళిన కోద్ది సమయనికి లోపలికి వెళ్ళి చెడగా..సుధరాణి స్పృహ కోల్పోయి ఉంది. వెంటనే యశోద ఆసుపత్రి యజమాన్యంకు ఈ విషయం తెలియజేశారు బంధువులు.

పేషెంట్ రూంలోకి వచింది ఎవరో తమకు తెలియదంటూ సమాధానం ఇవ్వడంతో, చేసేదేమిలేక వెంటనే మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు.

అయితే యాప్రాన్ లో వచ్చిన మహిళ,నర్సింగ్ స్టాఫ్ రూంలోకి వెళ్ళి రావడం,అక్కడ సీసీ ఫుటేజ్ లో ఉండడంతో తెలిసిన వారి పనా,లేక మరేవరైన వచ్చారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చెస్తున్నారు. పది తులాల బంగారం పోయిందంటూ ఫిర్యాదులో బంధువులు పెర్కోన్నారు.

# అరకులో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.**

**(అరకులోయ ఉదయం న్యూస్.)**



అరకులోయ లో 16 వ వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో గురువారం సూపర్ జెడ్పిటిసిలు ,మండల పార్టీ అధ్యక్షులు, సూపర్ ఎంపిపిలు, ఎంపిటీసిలు, సర్పంచ్ లు,పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల కేంద్రంలో ని నాలుగు రోడ్డు జంక్షన్ కూడలి వద్ద దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఆరకు ఏరియా ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు రొట్టెలు, పళ్ళు, అందజేశారు.ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగు జాడల్లో జన నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నడుస్తున్నారని పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే వైకాపా పార్టీ పుట్టింద న్నారు.పేదల గుండెల్లో దివంగత వైయస్సార్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.పార్టీ ఆవిర్భావించిన 9 ఏళ్లలోనే పార్టీ అధికారం చేపట్టి ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు , అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనన్నారు.వాలంటరీ సచివాలయం వ్యవస్థతో గ్రామస్థాయిలో ప్రజలు వద్దకు సుపరిపాలన అందించారని గుర్తుచేశారు.అలాగే వైకాపా ప్రభుత్వ హయాంలో నే గిరిజనుల జీవితాల్లో వెలుగులు నిపంపారు పార్టీ అధికారం లో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నామని అన్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రానున్న రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను రాష్ట్ర ముఖ్యమంత్రి గా చూడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, వైఎస్ ఆర్ ఎస్టీ సెల్ కార్యదర్శి పాంగి చిన్న రావు,అరకు మండల పార్టీ అధ్యక్షుడు స్వాభీ రామ్మూర్తి,డుంబ్రి గుడ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశురాం,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తెడబారికి సురేష్ కుమార్, అరకులోయ సూపర్ జెడ్పీటీసీ కమిడి అశోక్, అరకులోయ సూపర్ ఎంపీపీ జన్ని నరసింహ మూర్తి, అరకులోయ టౌన్ షిప్ ఎంపిటిసి దురియ ఆనంద్ , వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పలు, అరకులోయ వైస్ ఎంపీపీ లు కిల్లో రామన్న,కొర్ర సుమంజలి, అరకు అసెంబ్లీ బూత్ ఇన్చార్జి పాంగి విజయ్, అరకు అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షుడు రేగం శివ రామ కృష్ణ, అరకు అసెంబ్లీ ఐటి విభాగం అధ్యక్షుడు కాపు మాధవ్ రావు, అరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజ రమేష్, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పల్టసింగ్ విజయ్ కుమార్, గుడివాడ ప్రకాష్, అరకు అసెంబ్లీ బిసి సెల్ గెడ్డం నరసింగ్ రావు,వైఎస్ ఆర్ సిపి యువజన విభాగం నాయకులు ఎల్బీ కిరణ్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మా సోదరుని పై పెట్టిన అక్రమ కేసు గురించి న్యాయ పోరాటం చేస్తాం :

**వైసిపి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలి రెడ్డిలి**



**బద్వేలు ఉదయం. ప్రతినిధి**

ఈ సందర్భంగా వారి స్వగృహం లో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మా సోదరుడు బద్వేల్ జడ్.పి.టి.సి శ్రీ చిన్న పోలి రెడ్డిని ఎటువంటి నోటీస్ లేకుండా అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఏది అయితే పోలీస్ లు కేసు నమోదు చేసి న ఎఫ్ఐఆర్ రిపోర్ట్ రిమాండ్ రిపోర్ట్ లో 2010 2011 వ సంవత్సరానికి సంబంధించి మా సోదరుడు సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న కాలం లో ఐ సి డిపి కి సంబంధించి 34 లక్షల రూపాయలు అవినీతి జరిగింది అని పేర్కొనడం జరిగిందిలిప్రదానంగా 2014 నుండి 2019 వరకు తెలుగు దేశం ప్రభుత్వం అధికారం లో ఉన్నది నిజంగా మేము తప్పు చేసి ఉంటే అప్పుడు మీ ప్రభుత్వం లో చర్యలు ఎందుకు తీసుకోలేదు అని సూటిగా ప్రశ్నిస్తున్నానులినిజంగా మేము తప్పు చేసి ఉంటే 2019 నుండి 2024 వరకు మా ప్రభుత్వం అధికారం లో ఉన్నది మేము ఏదో ఒకటి మేనేజ్ చేసుకునే వాళ్ళం కదా ? మా మీద పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన ఇప్పటి సీఈవో మహేష్ కుమార్ చేసిన అవకతవకల గుర్తించి మా ప్రభుత్వంలో సీఈవో నుండి క్లర్క్ గా డిమోషన్ ఇవ్వడం జరిగింది అని తెలిపారుఈ మహేష్ కుమార్ అనే వ్యక్తిని తెలుగు దేశం పార్టీ నాయకులు మళ్ళీ నీకు ఉద్యోగం లో ప్రమోషన్ కల్పిస్తామని ఆశ చూపి లొంగ తీసుకొని మా మీద ఒక అక్రమ కంప్లైంట్ ఇప్పించడం జరిగింది అని ధ్వజమెత్తారు ఒక అవినీతి ఉద్యోగి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం చాలా హాస్యాస్పదమన్నారుమా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ,వారి కుమారుడు రితేష్ రెడ్డి ఇద్దరూ కలిసి కుట్ర పన్ని మా మీద అక్రమ కేసులు పెట్టించి రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు బద్వేల్ రూరల్ మున్సిపాలిటీ పరిధి లో మాకు బలమైన వర్గం,బంధుత్వం ఉన్న కారణంగా ఏదో ఒక రకంగా మమ్మల్ని ఆర్థికంగా, రాజకీయంగా వచ్చే స్థానిక ఎన్నికల లోపు మా మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీయాలని చాలా రకాలుగా ప్రయత్నాలు చేస్తా ఉన్నారు అని తెలిపారుమాకు ఎన్ని ఇబ్బదు లు పెట్టినా మా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ,యం.పి అవినాష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాథ్ రెడ్డి ,ఎమ్మెల్సీ డి సి గోవింద రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే, డా.దాసరి సుధ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లవేళలా మా కుటుంబానికి అండగా నిలవడం జరిగింది అని తెలిపారు.మాకు కష్ట కాలంలో ఒక ధైర్యాన్ని,భరోసా ను కల్పించినా వీరందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు కచ్చితంగా ఈ అక్రమ కేసు గురించి న్యాయస్థానం ను ఆశ్రయించి న్యాయం జరిగేలా పోరాడతాతం అని తెలిపారు.

# పాములపాడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ లో చేరుటకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోండి:-ఎం.రాజ్యలక్ష్మి (ప్రిన్సిపాల్)

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



పాములపాడు:- పాములపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2026 నుండి 27 విద్య సంవత్సరానికి గాను 6 వ ఆరవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో చేరుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ యం.రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. విద్యార్థులు ఆన్లైన్లో https: // apkgbv.apcfss.in లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆన్లైన్ జిరాక్స్ పేపర్ లు పాములపాడులోని, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఆరవ తరగతిలో 40- సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపిసి)లో 40- సీట్లు ఉన్నాయని తెలిపారు. మధ్యలో బడి మానేసిన పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు మరియు తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత కల్పించబడునని తెలిపారు.

ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పాములపాడు కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ యం.రాజ్యలక్ష్మి తెలియజేశారు.

# బద్వేల్ లో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బద్వేలు పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ వైయస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఉయ్యాలవాడ**



ఉయ్యాలవాడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది.

ఉయ్యాలవాడ మండలానికి చెందిన ప్రజలు ఇల్లు లేని వారు, స్థలాలు లేని వారు ఇలా పలు సమస్యలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు అర్జీలు ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి వారి సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు.

ఉయ్యాలవాడ మండలం కు సంబంధించి ఎక్కువ శాతం రైతులు ఉన్నారని వారికి కచ్చితంగా నీటిని అందించాలని అసెంబ్లీలో కూడా చర్చించడం జరిగిందని, అలాగే మన రాయలసీమకు సంబంధించి వరి పైరే కాకుండా రైతులు ఆర్టికల్చర్ వేసేలాగా చూడాలని అలాగే రాయలసీమ ప్రాంతానికి ఆర్టికల్చర్ కింద 30 వేల కోట్లు కేటాయించడం జరిగిందని ఈ 30 వేల కోట్లతో ఆర్టికల్చర్ డెవలప్మెంట్ కోసం గానీ ఏదైనా పరిశ్రమల కోసం అన్ని విధాలుగా చర్చలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల నాని ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తిచేసుకుని,16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వైయస్సార్సీపి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయులు డా. వైఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

## విద్యార్థుల చదువులకు విలువ ఇవ్వని స్నాతకోత్సవాన్ని బహిస్కరించండి...

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




విద్యార్థుల చదువులకు విలువ ఇవ్వకుండా ప్రయివేట్ కల్యాణ మండపం డివిఆర్ లో నిర్వహిస్తున్న కాన్వకేషన్ ను బహిస్కరించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ వైవియు పరిరక్షణ కమిటీ కన్వినర్ అమృత్ కుమార్, కో కన్వినర్ భరత్ సింహ పిలుపు నిచ్చారు. గురువారం వైవియు లోని ఆర్ట్స్ బిల్డింగ్ వద్ద విద్యార్థుల తో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవియు అధికారుల అసమర్థత, అవగాహన లేనితనం వలన వైవియులో నిర్వహించాల్సిన స్నాతకోత్సవాన్ని ప్రయివేట్ డివిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నారని, ఇది విద్యార్థుల చదువులను అవమానపరచదేమేనన్నారు. ఇప్పటి వరకు జరిగిన స్నాతకోత్సవాలాన్ని కూడా వైవియు క్యాంపలోనే జరిగాయని అన్నారు. వైవియు లో పిహెచ్ డి, పీజీ, డిగ్రీ చదువుకొన్న విద్యార్థులకు ఇక్కడే డిగ్రీ పట్టాలు తీసుకొంటేనే గౌరవంగా వుంటుంది అని, కానీ వైవియు అధికారుల తీరు వలన ఆ డిగ్రీ లకు విలువ లేకుండా చేశారన్నారు. అందుకనే రేపు వైవియు బంద్ కు పిలుపునిస్తున్నామన్నారు. అదేవిదంగా స్నాతకోత్సవాన్ని బహిస్కరించాలని పిలుపునిస్తున్నామన్నారు. విద్యార్థులందరు వైవియు అధికారుల అసమర్థత వైఖరికి నీరసనగా రేపు జరిగే బంద్ లో స్వచ్చందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, వై బి యు పరిరక్షణ కమిటీ సభ్యులు మల్లికార్జున, శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎస్టీ కమిషన్ మెంబర్.



**(అరకులోయ ఉదయం న్యూస్)**

అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని లబురు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కిల్లో సాయిరామ్ తనిఖీ చేశారు.ముందుగా పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో వంట గది, ప్రహరి గోడ, డైనింగ్ హాలు, త్రాగు నీరు, వంటి మౌలిక వసతులు అలాగే ఎఎన్ఎం నియమించాలని పాఠశాల సిబ్బంది ఎస్టీ కమిషన్ మెంబర్ దృష్టి కు తీసుకొని వచ్చారు.ఆయన స్పందించి ఈ సమస్యల్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చొల్ల బొజ్జి రెడ్డి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**







పత్తికొండ నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు లబ్ధిదారులకు అందజేశారు.గురువారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకుల,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని,కుటుంబానికి పెద్దకొడుకులా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి ద్వారా నిధులను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు,పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గ్రంధాల శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి,బాలన్న,మిద్దె వెంకటేశ్వర్లు,మిద్దె రవి,బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ,జయరాముడు,డీలర్ సుంకన్న,హోటల్ మల్లి,నాగార్జున తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆశయాల సాధనకై కృషి చేస్తాం

**వైయస్సార్ విగ్రహానికి గజమాలను వేసి జెండాను ఆవిష్కరించిన వైసిపి నాయకులు. మండల కేంద్రంలో ఘనంగా వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**








మండల కేంద్రమైన తుగ్గలి నందు వైఎస్ఆర్సిపి నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు వైయస్సార్సిపి పార్టీ స్థాపించి 15 వసంతాలు పూర్తిచేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ముందుగా వైయస్సార్ విగ్రహానికి గజమాలను వేసి జోహార్ వైయస్సార్... జోహార్ వైయస్సార్... అనే నినాదాలతో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాసం వద్ద వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రెడ్డి,గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి,వైసీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, ఎంపీపీ గౌరవ సలహాదారులు హనుమంతు,మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్ రెడ్డి, జడ్పిటిసి పులికొండ నాయక్ లు వైసీపీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించి,కేకును కత్తిరించి వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని వారు తెలియజేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికార పక్షంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని వారు తెలియజేశారు.పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నేటితో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని వారు తెలియజేశారు.గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల తో పాటు రాష్ట్ర అభివృద్ధి కూడా సమఫలంగా జరిగిందని వారు తెలియజేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న కొత్త పింఛన్లను,కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయలేదని వారు విమర్శించారు.అధికారుల చేత వివిధ సర్వేలను చేయించి లబ్ధిదారులను పథకాలకు దూరం చేస్తున్నారని వారు తెలియజేశారు.రైతులకు రావలసిన ఇన్సూరెన్స్ ను కూడా ప్రభుత్వం అందించలేని దీనస్థితిలో ఉందని వారు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు అందజేసిన వివిధ పథకాలను అన్నిటిని రద్దుచేసి కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వారు విమర్శించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే ప్రజలందరూ కూటమి ప్రభుత్వ మోసపూరిత చర్యలను గుర్తిస్తున్నారని, వచ్చే పంచాయతీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని వైసిపి నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లికార్జున, కో ఆప్షన్ నెంబర్ చాంద్ భాషా, ఎంపీటీసీ లు రాజు,సుంకన్న,మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్,శభాష్ పురం రాఘవరెడ్డి,బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,వెంకటేష్, చెన్నంపల్లి రంజాన్,సుంకన్న, లంకాయపల్లి హనుమంత రెడ్డి,గిరిగేట్ల రఘు,విష్ణువర్ధన్ రెడ్డి,రాంపురం గోవిందరాజులు,మామిళ్ళకుంట సత్యప్ప,పగిడిరాయి శేఖర్ రెడ్డి,రాము నాయక్,రాతన సురేష్,సంఘాల సురేష్,మాజీ సర్పంచ్ దేవరాజు తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాకు అభినందనల వెల్లువ

**రాయచోటి, మార్చి 12:(ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో జలధార ప్రాజెక్టును 100% అమలు చేసి సత్ఫలితాలు సాధించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను అభినందనలతో ముంచెత్తారు. అన్నమయ్య జిల్లాలో చెరువులను నింపి భూగర్భ జలాలను పెంచేందుకు చేపట్టిన జల ధార ప్రాజెక్టు పై ఏ విధంగా అమలు చేశారు ఏ విధంగా మంచి ఫలితాలు సాధించారని కలెక్టర్ ను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు . ఫలితాలు సాధించిన విధానము రైతులు పొందుతున్న ఫలాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ విపులంగా వివరించారు దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కలెక్టర్ ను అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రాజెక్టు జలధారణ అమలు చేయాలని ముఖ్యమంత్రివర్యులు ఆదేశాలు జారీ చేశారు.గురువారం అమరావతిలో జరిగిన ఆరవ కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లా పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.అన్నమయ్య జిల్లా రాయలసీమ ప్రాంతంలో కరువు జిల్లాగా ఉందని ప్రతి సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉంటుందని కాబట్టి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నదుల అనుసంధానం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని స్వర్ణాంధ్ర – 2047లోని దాదాపు 10 సూత్రాలను ఆధారంగా ఐదు సూత్రాలను ఉపయోగించుకొని ప్రాజెక్టు జలధార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజుకు సుమారు 20 వేల నుండి 30 వేల వరకు కార్మికులు అందుబాటులో ఉండటంతో చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ కాలువల శుభ్రపరిచే పనులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉపగ్రహ చిత్రాలు, వెబ్ పోర్టల్ ఆధారంగా జిల్లాలోని చెరువులు, జలాశయాల స్థితిని పరిశీలించి ఎంత నీరు నిల్వ ఉందో, ఏ చెరువులు ఖాళీగా ఉన్నాయో, ఏవి 50 శాతం లేదా 25 శాతం కంటే తక్కువ స్థాయిలో ఉన్నాయో గుర్తించామన్నారు. అదేవిధంగా గ్రామాల పెద్దలు, స్థానిక ప్రజల నుండి గత 25 నుండి 40 సంవత్సరాల కాలంలో చెరువులకు నీరు వచ్చే మార్గాలు, ఫీడర్ కాలువల వివరాలు సేకరించి వాటిని పునరుద్ధరించే చర్యలు చేపట్టామన్నారు. ఈ విధంగా జిల్లాలోని చిన్న చిన్న కాలువలను పరస్పరం అనుసంధానం చేసి నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం జరిగిందన్నారు.

## కోట్ల రూపాయల ఆదాయ బాటలో ఆర్టీసీ.రెండేళ్లలో వనపర్తి డిపో కి దాదాపు రూ. 10 కోట్ల పైనే ఆదాయం.

**ఉదయం న్యూస్ ప్రతినిధి .**



గత BRS హయంలో దివాలా తీసిన ఆర్టీసీ నేడు లాభాల బాటలో కొనసాగుతుంది నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.గత పదేళ్ల దీ-ూా పాలనలో తెలంగాణలో ఆర్టీసీ పూర్తిగా దివాలా తీసి ఉండేదని..నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి డిపోకు వచ్చిన నాలుగు నూతన బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం వనపర్తి డిపోకే.15 పల్లె వెలుగు బస్సులు 11 ఎక్స్ప్రెస్లులి 2 డీలక్స్ బస్సులు.4 ఎలక్ట్రికల్ బస్సులు.మొత్తం 32 కొత్త బస్సులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు.గత BRS హయంలో వనపర్తి డిపోకు సంబంధించి రోజుకు రూ. 4లక్షలు ఉండే ఆర్టీసీ ఆదాయం నేడు 30 నుంచి 35 లక్షలకు పెరిగిందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే కేవలం వనపర్తి డిపోకే దాదాపు 10 కోట్ల పైన ఆదాయం లభించిందని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి డిపోలో ప్రస్తుతం 118 బస్సులు ఉన్నాయని మరో 30 నుంచి 40 కొత్త బస్సులను డిపోకు తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు.మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి వారికి నెలకు 70000 ఆదాయం వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.నిజాం కాలంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ డిపో కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి పల్లె మార్గానికి ఆర్టీసీ సర్వీసుల సేవలు అందేలా చేయడమే లక్ష్యంగా ఉన్నామని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లి వచ్చేలా చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ఆర్టీసీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వ కృషి..

**కడప భ్యూరో (చాపాడు) ఉదయం ప్రతినిధి**

చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. బాలికల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి 14 సంవత్సరాల వయస్సు దాటిన బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యలే ప్రధానంగా గుర్తించండి విద్యుత్ శాఖకు భారీ బడ్జెట్ కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**ఉదయం న్యూస్ ప్రతినిధి**



అన్నదాతల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావాలి.విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యక్ష సమీక్ష సమావేశం.తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా విద్యుత్ శాఖకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ బడ్జెట్ కేటాయిస్తోందని, అందులో వనపర్తి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టిసారించి ముందుకెళుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారులిబి గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు. విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు, విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్, విద్యుత్ లైన్ లో ఏర్పాటు, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటీలలో చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా విద్యుత్ లైన్ లో ఏర్పాట్లు వారు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు.క్షేత్రస్థాయిలో పనిచేసే ాజు లు చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే రైతులను గ్రామస్తులను నాయకులను అశ్రద్ధ చేయవద్దని వారి సమస్యను అప్పటికప్పుడే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్న అధికారుల నిర్లక్ష్యం వలన చేసే పనిలోకి కూడా గుర్తింపు లేకుండా పోతుందని వారన్నారు వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, విద్యుత్ శాఖ అధికారులు ాజు తిరుపతయ్య, ఐజు శ్రీనివాస్, వెంకట శివరామ్, ాణజు శ్రీనివాస్, శంకర్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తోడ్పాటును అందిస్తాం - శ్రీనాథ్ రెడ్డి కెవి సుబ్బారెడ్డి కాలేజ్ ప్రిన్సిపల్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ కెవి సుబ్బారెడ్డి ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి గారు ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దిలేటి రెడ్డి గవర్నమెంట్ హై స్కూల్ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రథోనో ఉపాధ్యాయుడు వీర రాఘవయ్య గారి ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన ప్యాడు మరియు జామెంట్రీ బాక్స్ లను 150 మంది విద్యార్థులకు కెవి సుబ్బారెడ్డి ప్రిన్సిపల్ శ్రీనాథ రెడ్డి గారు అందజేశారు అనంతరం శ్రీనాథ్ రెడ్డి గ మాట్లాడుతూ పేద విద్యార్థులకు మా కెవి సుబ్బారెడ్డి కళాశాల గత 25 సంవత్సరాల నుండి ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి పేద విద్యార్థులకు విద్యారంగంలో చేయూతను అందిస్తున్నామని విద్యతోపాటు క్రీడలు కల్చర్ ఆక్టివిటీస్ ప్రోత్సహిస్తున్నామని ఏప్రిల్ 2వ తేదీ నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విశ్లేషణ క్లాసులు నిర్వహిస్తున్నాము అని దీనిని విద్యార్థులు వినియోగించు పోవాలి , ఇంటర్మీడియట్లో 985 /1000 మార్కులతో మంచి ఫలితాలను సాధించాము అని శ్రీనాథ్ రెడ్డి అన్నారు,

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## కస్తూర్బా గాంధీ పాఠశాల లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం.

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో 2026 నుండి 27 విద్య సంవత్సరానికి గాను ఆరవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో చేరుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ వి.శ్యామల తెలియజేశారు. ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని విద్యార్థులు ఆన్లైన్లో ఫ్రీజూం: apkgbv.apcfss.in లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆన్లైన్ జిరాక్స్ పేపర్ కస్తూరిబా పాఠశాలలు అందజేయాలని తెలిపారు. ఆరవ తరగతిలో 40- సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి లో 40- సీట్లు ఉన్నాయని తెలిపారు. మధ్యలో బడి మానేసిన పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు మరియు తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత కల్పించబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ కేజీబీవీ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్యామల తెలియజేశారు.

## అమ్మ శరణాలయం చైర్మేన్ తొలగించడమైనది

**కడప బ్యూరో (ఉదయం ప్రతినిధి)**



ఖాజీపేట మండల పరిధిలోని భూమాయపల్లి వద్ద శ్రీ అమ్మ శరణాలయం వృద్ధాశ్రమాన్ని మొట్టమొదటిగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు మూడు సంవత్సరాలు స్థాపించారు ఈ ఫౌండేషన్ కు చైర్మన్ గా మోరె.లక్ష్మన్ రావు ఈ వ్యక్తి ఓ బ్యాంకు లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు ఇతను ఫౌండేషన్ స్థాపించిన మొదటిలో అనాథ ఆశ్రమానికి ప్రతినెలా 15000 రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని చెప్పడం జరిగింది ఈరోజు వరకు సాయం చేయకుండా వృద్ధాశ్రమానికి దాతలు ఇచ్చినటువంటి బెడ్ షీట్లు చీరలు మంచాలు బియ్యం నిత్యవసర వస్తువులు డబ్బులు కానీ దాతలు ఇచ్చినటువంటి వి ఇక్కడి నుండి తీసుకుపోయి వేరే శరణాలయం కు ఇచ్చి దుర్వినియోగం వస్తున్నాడని అమ్మ అనాథ శరణాలయం వృద్ధాశ్రమం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఈ మోరె.లక్ష్మన్ రావు ఇక్కడ చేస్తున్న కార్యక్రమాలను ఫోటోలు తీసి ఈ సొసైటీ ని అటు పెట్టుకుని వేరే వారితో డబ్బులు తీసుకుంటూ దుర్వినియోగం పరుస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యుడు ఇ.వి మహేశ్వరరెడ్డి దృష్టికి రావడం జరిగిందని కావున ఆయన తక్షణమే ఈ అమ్మ అనాథ శరణాలయం వృద్ధాశ్రమాన్ని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నుండి ఆ వ్యక్తిని తొలగించడం జరిగింది అమ్మ అనాథ శరణాలయం వృద్ధాశ్రమం నుంచి మోరె.లక్ష్మణరావు ను తొలగించారు 11వ తేదీ బుధవారం రోజున సాయంకాలం పత్రికలో ఆ వ్యక్తి జిమ్మిక్కు చేసి ఒక ఫేక్ ఫోటో పెట్టి వృద్ధులకు సాయం చేసేవారు ఎవరైనా దాతలు ఉంటే 8297253484 9182244150 ఈ నెంబర్లకు డబ్బులు వేయాలని కోరడం జరిగింది మోరె.లక్ష్మన్ రావు మే ఐ లవ్ యు ఫౌండేషన్ చైర్మన్ గా చెప్పుకుంటూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఎవరైనా దాతలు ఉంటే డైరెక్ట్ గా ఖాజీపేట మండలంలోని భూమాయపల్లె వద్ద ఉన్న అమ్మ శరణాలయం ఉదాశ్రమం ఫౌండర్ బుచ్చు.మల్లారెడ్డి గారి ఫోన్ నెంబర్ 9440522486 నెంబర్ ని సంప్రదించి ఈ శరణాలయం కు చేయూతనివ్వాలని అమ్మ శరణాలయం సభ్యుడు ఇవి.మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు

## బ్రహ్మంగారిని దర్శించుకున్న బార్ అసోసియేషన్ సభ్యులు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



12 వతేదీ గురువారం ఉదయం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం స్వామివారి సజీవ సమాధి దివ్య దర్శనం అనంతరం మఠం మఠాధిపతులు పూజ్యశ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాముల వారిని దర్శించుకుని వారి దివ్య ఆశీస్సులు తీసుకున్న ప్రొద్దుటూరు టౌన్ బార్ అసోసియేషన్ సభ్యులు మరియు కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులతో పాటు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రారంభించిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బి.మఠం లో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్ మరియు వారి బృందం.ఇందులో పాల్గొన్న డాక్టర్ సంపత్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ పుష్ప రాజ్,హెల్త్ అసిస్టెంట్లు మాధవ వెంకటరెడ్డి,ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్లు జోష్నా,విజయ, ఏం ఎల్ హెచ్ పి లు ప్రియాంక,భార్గవి మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం.....

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భవించి నేటికీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగామండలకేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండి సుబ్బరాజా ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేకును కోసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, మండల ఉపాధ్యక్షులు శివారెడ్డి, సుబ్బారెడ్డి, గాజుల రామయ్య,దుగ్గిరెడ్డి, సోమయ్య, జోగయ్య, రమణారెడ్డి, మాలపాటి చంద్ర ,నాగార్జున, ఆలివర్, బి వి రమణా రెడ్డి, వీర, బాలకృష్ణ,వీర నారాయణ రెడ్డి, సిద్ధారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, రామ గురివి రెడ్డి, రమేష్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లటూరు శివ, వెంకటేష్, శ్యామ్ సుందర్ రెడ్డి,బ్రహ్మయ్యా, నారాయణరెడ్డి,సన్నెబోయిన నారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమా నాగిరెడ్డి 09 వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న భూమా కుటుంబ సభ్యులు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



దివంగత నేత మాజీ శాసనసభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు భూమా నాగిరెడ్డి 09వ వర్ధంతి సందర్భంగా ఆళ్లగడ్డలోని భూమా ఘాట్ కి వెళ్లి భూమా శోభ నాగిరెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు, మరియు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తమ తండ్రి నాగిరెడ్డి చనిపోయి తొమ్మిది సంవత్సరాలు అవుతుంది, కానీ తమ తల్లిదండ్రు లు లేని లోటు కార్యకర్తలు తమకు అండగా ఉంటూ సొంత తల్లిదండ్రుల్లాగా తమను చూసుకోవడం జరిగిందని, ఎన్ని కష్టాలు ఎదురైనా మమ్మల్ని వదిలిపెట్టకుండా మాతో ఉంటూ మా బాధ్యత తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకి పేరుపేరునా మా కుటుంబ సభ్యులందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని ఎమ్మెల్యే అఖిల ప్రియా తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు భూమా జగత్ మాట్లాడుతూ మాతో అండగా ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకి తాము జీవితాంతం రుణపడి ఉంటామని, నాన్నగారి 10 వర్ధంతికి పెద్ద యత్తున సేవ కార్యక్రమాలు చేస్తాము అని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమాన సభ్యులు పాల్గొనడం జరిగింది.

# వైఎస్ఆర్సిపి ఆవిర్భావమే ప్రభంజనం.

**వైయస్ జగన్ అధికారంలో ఉన్నా,లేకున్నా బాహుబలినే.**

**సూర్యుడు తూర్పున ఉదయించడం...జగన్ ముఖ్యమంత్రి కావడం వాస్తవం.**

**దుంపలగట్టు లో రెడ్యశీ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావ దినోత్సవం.**

**వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ వేడుకల్లో రెడ్యశీ.**

**కడప బ్యూరో ఉదయం ప్రగతి**



మాట తప్పని-మడమ తిప్పని నేత....అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని భారీ మెజార్టీతో చరిత్ర సృష్టించి ఎంపీగా గెలిచినా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావమే ప్రభంజనమని, వైయస్సార్సీపి చీఫ్ వైయస్ జగన్ ను సంపూర్ణంగా నమ్మి ఆయన వెంట జనం ప్రభంజనంలా తరలివస్తుండడంతో అధికారంలో ఉన్నా... లేకున్నా జగన్ నే బాహుబలి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు.ఖాజీపేట మండలం, దుంపలగట్టు లో వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఉదయం ఘనంగా,ఆర్భాటంగా తన సోదరులు వైఎస్ఆర్ సీపీ నేత,కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యశీ చంద్ర శేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్యశీ నాగేశ్వర రెడ్డి లతో కలిసి రెడ్యశీ నిర్వహించారు.దివంగత ముఖ్యమంత్రి డా॥వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, వైఎస్ఆర్ సీపీ జెండా ఎగురవేసి, టపాసులు పేల్చి,కేకు కట్ చేసి కట్ చేసి, మిఠాయిలు పంచి వైఎస్ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి.. వైఎస్ఆర్సిపి జిందాబాద్ అంటూ జయ జయ ధ్వానాల మధ్య వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం రెడ్యశీ మాట్లాడుతూ వైయస్ జగన్ నేతృత్వంలోని వైఎస్ఆర్సిపి వాగ్దానాలను 90 శాతానికి మించి హామీలను అమలుపరిచి మాట తప్పని -మడమ తిప్పని నేతగా... సంక్షేమ కార్యక్రమాల సారథిగా నిలిచిన వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారన్నారు. తాను ఓడినా సరే అమలు కాని వాగ్దానాలను ఇవ్వనని... ప్రజలను మోసం చేయనని స్పష్టంగా చెప్పి రాజకీయాల్లో ఉన్నత రాజకీయ విలువలను పరిరక్షించి జగన్ చరిత్రలో యుగపురుషుడుగా,చరిత్ర పురుషుడిగా చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు కూటమి ప్రభుత్వమే కాక వారి బద్ధ శత్రువు అయిన కాంగ్రెస్ సైతం కూటమిపాలనను విమర్శించకుండా వైయస్ జగన్ నే విమర్శిస్తున్నారశీటే జగన్ ఎంత బలమైన నేతనో రాష్ట్ర ప్రజానీకానికి అర్థమైందన్నారు. వైయస్ జగన్,వైఎస్ఆర్సిపి నేతలపై చంద్రబాబు సర్కార్ ఎన్ని అక్రమ కేసులు పెట్టినా,తీవ్ర ఇబ్బందులకు గురిచేసినా వైయస్సార్సీపి ఆంధ్రప్రదేశ్ లో అతి బలంగా ఉందంటే దానికి కారణం పటిష్టమైన జగన్ నాయకత్వమేనని ఆయన పేర్కొన్నారు.సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత వాస్తవమో... వైయస్ జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవమని, వైయస్ జగన్ చరిత్ర ను తిరిగి రాస్తారని దీనికి ఎదురుశీడదని... తిరుగుండదని రెడ్యశీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ డి ఎల్ శ్రీనివాసుల రెడ్డి, వైఎస్ఆర్ సీపీ జిల్లా బీసీ సెల్ విభాగం కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైఎస్ఆర్సిపి మండల విభజన విభాగ అధ్యక్షుడు ముత్తూరు రమణ, మిడుతూరు సర్పంచ్ తప్పెట చంద్ర, చెముల్లపల్లె సర్పంచ్ ములపాకు బుజ్జి, ఆర్ట్స్ కాలేజీ మాజీ చైర్మన్ మద్దిక నాగేశ్వర్ రెడ్డి, మల్లెం వెంకటరామిరెడ్డి, పత్తూరు మాజీ ఎంపీటిసి గాలి పోతు మనోహర్, వైఎస్ఆర్ సీపీ మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు గాలిపోతు స్టీఫెన్, వైఎస్ఆర్ సీపీ తుడుమలదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షుడు సానేపల్లె సుబ్బారెడ్డి,రెడ్యశీ సుబ్బారెడ్డి, తుమ్మల రామకృష్ణారెడ్డి, తవ్వా సుబ్బారెడ్డి , ఇండ్ల వెంకటరెడ్డి, ఇండ్ల సిద్ధార్థ రెడ్డి, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి,పత్తి పుల్లారెడ్డి, సారె రంగయ్య, పోతుల శివా రెడ్డి, పెద్దపోతు రమేష్, ఏటూరు మాజి సర్పంచ్ ఏనుగు రాజ గోపాల్ రెడ్డి, పాలగిరి వెంకట సుబ్బారెడ్డి, చెంగా సాంబయ్య, పుల్లల చెరువు భాస్కర్ రెడ్డి,పాలకొలను మధు సూదన్ రెడ్డి,సయ్యద్ మహబూబ్ భాష, కూన నాగిరెడ్డి,సోముల సుబ్బారెడ్డి, రెడ్డి బయ్యపు రెడ్డి, కరితం ప్రసాద్, రాయినిపేట చిట్టి బాబు,రాయినిపేట మధు బాబు, దుర్గం హేమంత్ కుమార్,పోతుగంటు కుళాయి భాష,దుర్గం కమాల్, రెడ్యశీ అభిలాష్ రెడ్డి, చింత కుంట మహబూబ్ భాష,బుధాడ ఉస్మాన్, చింత కుంట అబూబకర్,దుర్గం సంజీవరాయుడు, తప్పెట కృష్ణారెడ్డి, మున్నెల్లి సుబ్బరాయుడు, మున్నెల్లి చిన్న,ఆరేమల్ల వెంకటస్వామి, ఇండ్ల చిన్న వెంకటసుబ్బారెడ్డి,చింతకుంట దస్తగిరి,తుమ్మల రామసుబ్బారెడ్డి, చాట్ల భాస్కర్,అప్పన పల్లె జయరాజు,చాట్ల రాజశేఖర్, డికాల వినోద్,చాట్ల ఓబయ్య,చాట్ల చిన్న, ఏనుగు బాల సుబ్బారెడ్డి,అట్లూరు రాజ, కల్లూరు మల్లికార్జున తో పాటు వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంగీ భావం ప్రకటించారు

## మైదుకూరులో నేడు ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఓ ప్రకటన విడుదల**

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త తెచ్చారు.శుక్రవారం నుండి మైదుకూరులో ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభమవుతుందని మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారని ఆయన కార్యాలయం వర్గాలు తెలిపారు.భారతదేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభమవుతుందన్నారు.రేపటినుండి ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు.కార్యాలయంలో నలుగురు సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు..ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో కార్యాలయంలో సిబ్బందికి సమర్పించండన్నారు.నలుగురు సిబ్బందికి పర్యవేక్షణకు మరొక వ్యక్తి నీ నియమించడం జరిగింద న్నారు..మైదుకూరు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ,ప్రొద్దుటూరుకు రావాల్సిన అవసరం లేదు మైదుకూరు ఎమ్మెల్యే కార్యాలయం కూ రండి అక్కడే మీ సమస్యలు పరిష్కరించబ డుతుంద న్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.ప్రతి సమస్య ఎమ్మెల్యే కార్యాలయం లాగిన్ నుండి అధికారులకు పంపించడం జరుగుతుంది సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.నేను కూడా మైదుకూరు

ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ అవకాశాలను నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈనెల14.న కడపలోజిల్లా భూ సదస్సును జయప్రధంచేయండి

**హాజరు కానున్న వ్యాకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వేంకటేశ్వర్లు**

**వ్యవసాయకార్మికసంఘంజిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ పిలుపు**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




జిల్లాలో ఉన్నప్రభుత్వభూములనుఅర్హులైనపేదలకు పంపిణి చేయాలని ఈనెల 14న శనివారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడపలో జరిగే జిల్లా భూ సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ పిలుపునిచ్చారుగురువారం నాడు మైదుకూరులోని వ్యవసాయ కార్మిక సంఘంకార్యాలయంలో సంఘశీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, గురయ్య తో కలిసి వారు మాట్లాడుతూ కడప జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములుఉన్నాయని మరో లక్ష ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని వీటన్నిశీటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన ఎస్.సి.ఎస్.టి. లలోని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు, 18,సం లుగ రాష్ట్రంలో అసైన్మెంట్ కమిటీ జరపకపోవడంతో ఆర్థిక,రాజకీయ పలుకుబడి కలిగినవారు విచ్చలవిడిగ భూ ఆక్రమణలకు పాల్పడ్డారని పేదలకు దక్కాల్సినభూములను ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు పోగుచేసుకుంటున్నారని వారువిమర్శిం చారు కూటమి ప్రభుత్వం 99 రూపాయలకే కార్పొరేట్ వ్యక్తులకు భూములు కట్టబెడుతుందని పేదలకు మాత్రం ఒక్క ఎకరా భూమిని కూడా పంచలేదని వారు విమర్శించారు అధికారంలోకి రాకముందు వైసీపీ నేతలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆక్రమణ భూములపై నోరేత్తకపోవడం చూస్తుంటే దొందు దొందే అన్నట్లు ఉందని వారు దుయ్యబట్టారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు కడపలోని ఎస్వి డిగ్రీ కాలేజ్ పక్కన యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు జిల్లా స్థాయి భూ సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఈ సదస్సుకు వ్యాకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు గారు హాజరు కారున్నారని

జిల్లాలోని వ్యవసాయ కార్మికులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు రవి, ప్రభాకర్,చంటి. రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**ఉదయం న్యూస్ ప్రతినిధి వనపర్తి**



వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామంలో అగ్రికల్చర్ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ బి. కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం ఽ రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ2009 సంవత్సరం వరకు కొత్తకోట మండలం వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉండేదని ఆనాడే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు కృపాకర్ రెడ్డి ప్రజా ప్రతినిధి కాకపోయినా ఈ ప్రాంత వాసిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలనే తపన ఉన్న వ్యక్తి అని వారి సేవలను కొనియాడారు.ప్రజా ప్రభుత్వం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండల కేంద్రాలలో ఆసుపత్రి నిర్మాణాలను చేపడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక 10 లక్షల రూపాయలకు ఆరోగ్యశ్రీ నిధులను పెంచడం జరిగిందని తెలిపారు. పేదవారు అనారోగ్యంతో కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సేవలు పొందిన వారి కి అండగా ఉండటానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తుందని అన్నారు. గ్రామంలో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకుంటూ ఆరోగ్య నియమాలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామానికి వచ్చిన వైద్యులను చిన్నారెడ్డి అభినందించడం జరిగింది.ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు ఇలాంటి మెగా వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మదనపురం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ప్రశాంత్ , వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి ,బీచుపల్లి యాదవ్, రాజు రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పాలెం గ్రామ సర్పంచ్ , వార్డు నెంబర్లు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మఠాధిపతిని సన్మానించిన వైకాపా నేతలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



భూత భవిష్యత్ వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని గురువారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొగ్గుల సుబ్బారెడ్డి తో పాటు కలసి కాలజ్ఞాని అయిన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతనంగా మఠాధిపతిగా బాధ్యతలు చేపట్టిన శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారిని కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత మఠాధిపతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు మెమొంటోలు అందజేసి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సుబ్బరాజా జోగయ్య, తిప్పన నాగార్జున ,సోమయ్య, ఎల్లటూరు మహేష్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం విద్యార్థి విభాగ నాయకుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి ఇతర నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో నెలకొన్న తప్పు ల ను పరిష్కరించండి.

**మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్ రెడ్డి.**

**ఉదయం న్యూస్ మార్చి 12 సి.బెళగల్**



మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రీసర్వే లో నెలకొన్న తప్పులను, భూ సమస్యలను పరిష్కరించి సరిచేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్ రెడ్డి గురువారం సి.బెళగల్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ వెంకటలక్ష్మీకి సూచించారు. బెలగల్ గ్రామానికి చెందిన గాజుల చంద్రన్న కుమారుడు గాజుల శివయ్య సంబంధించిన వ్యవసాయ భూమి వారసత్వంగా 4.5 ఎకరాములు ఉండగా రీ సర్వే చేసిన తర్వాత 3.10 సెంట్ల వ్యవసాయ భూమి మాత్రమే చూపించారు, మిగతా 1.40 సెంట్ల వ్యవసాయ భూమి తక్కువగా ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ముడుమాల గ్రామానికి చెందిన టి. నాగేష్ కు చెందిన భూమిని , సదరు గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని సర్వేనెంబర్ 307లో 0.25 సెంట్ల భూమిని ఆక్రమించుకోగా , నాగేశ్ అనే వ్యక్తి సివిల్ కోర్టులో విజయం సాధించిన ను సదరు అధికారులు మాత్రం ఆ భూమిని సర్వే చేసి హద్దులు చూపించకపోగా, అంతర్జాలంలో కూడా నమోదు చేయడం లేదని వాపోయాడు. రైతుల సమస్యలు విన్న తహసిల్దార్ వెంకటలక్ష్మి రీసర్వే అధికారులతో మరల సర్వే చేసి పరిశీలించిన అనంతరం తగు నిర్ణయం తీసుకుంటానని బాధితులకు తెలియజేశారు. అనంతరం కొత్తకోట ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాలలో రైతులు రీసర్వే లో జరిగిన తప్పు తడకల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే రైతులకు రెవెన్యూ అధికారులు భూమి కొలతలు వేసేటప్పుడు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా సర్వే చేయడం వల్ల రైతులు తీవ్ర నిరాశకు గురి అవుతున్నారని దీని ద్వారా నిజమైన రైతు తమ హక్కులను కోల్పోతున్నారనిముఖ్యంగా ఆయా గ్రామాలలోని రైతులు జాయింట్ ఎల్పిఎంలు, పట్టా భూములను ఇనాం భూములు, చుక్కల భూముల కింద చేర్చడం, ఒక రైతుకు సంబంధించిన భూమి మరో రైతుకు ఆన్లైన్లో చేర్చడం వంటి తదితర సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని రీ సర్వేలో జరిగిన పొరపాట్లకు (భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలకు) రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ , మండల సర్వేయర్ నాగభూషణం, గ్రామ రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి, శంకర్,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అడవి తల్లి బిడ్డల దాహం తీర్చే అపర భగీరథ ప్రయత్నం.. "నేస్తం" అడుగుజాడల్లో!

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




ఆకలితో ఉన్న ప్రాణికి తిండి పెట్టడం, దాహంతో ఉన్న జీవికి నీరు ఇవ్వడం కంటే మించిన దైవకార్యం మరేముంది?"
మేము ఉన్నామంటూ ముందుకు వచ్చి వన్యప్రాణులకు భరోస కల్పిస్తున్నాము.
గత పది సంవత్సరాలుగా కడప జిల్లాలోని మైదుకూరు, నల్లమల అభయారణ్యంలో.. ఎద్దు అడుగు కణం మరియు మిట్టమాను పల్లె అటవీ మార్గం వరకు మేము సాగిస్తున్న ఈ ప్రయాణం కేవలం సేవ కాదు, వన్యప్రాణులపై మాకున్న ప్రేమ.
మేము ఎంతో శ్రమకోర్చి, చాల దూరం నుంచి తీసుకొచ్చి ఏర్పాటు చేసిన తొట్టెలను కొందరు అకతాయిలు పగలగొట్టడం, దొంగిలించడం చూస్తుంటే మనసు ముక్కలవుతుంది. కానీ, ఆ మూగజీవాల ప్రాణాల కంటే మాకు ఏదీ ముఖ్యం కాదు. అందుకే ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఈ ఏడాది కూడా కొత్త నీటి తొట్టెలను సిద్ధం చేశాం.మా పవిత్ర సంకల్పం... ఈ వేసవి కాలంలో ఏ ఒక్క వన్యప్రాణి కూడా నీరు లేక విలవిలలాడకూడదన్న ఉద్దేశంతో.. నేడు ఆ తొట్టెలకు సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించాం. పూలదండలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి, గొంతు ఎండిన జీవాల కోసం ఆ నీటి తోట్టెలకు, కుండీలకు అమృతపు నీటితో నింపాము. కేవలం జంతువులకే కాదు, ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పక్షుల కోసం కూడా చిన్న చిన్న కుండీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఒక విన్నపం – ఒక వేడుకోలు... వన్యప్రాణులు మన పర్యావరణానికి ప్రాణదాతలు. ఎంతో కష్టపడి, ఎంతో దూరం నుంచి నీటిని తరలించి మేము చేస్తున్న ఈ చిన్న ప్రయత్నాన్ని దయచేసి గౌరవించండి. అడవికి వెళ్లే వారు ఆ తొట్టెలను ధ్వంసం చేయకుండా, వీలైతే వాటిలో మరికొన్ని నీళ్లు నింపి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రార్థిస్తున్నాం. ఈ పుణ్య కార్యక్రమంలో పిప్పళ్ళ బాలనాగిరెడ్డి,=దీ వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు... మీ ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ మాపై ఉండాలని కోరుకుంటూ..

# కాంగ్రెస్ జెండా నీడలోనే కడవరకు ఉందాం.పార్టీ లైన్ తప్పే ప్రసక్తే లేదు.BRS పార్టీ భూస్థాపితం అయింది.

## వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి.

**ఉదయం న్యూస్ ప్రతినిధి**



BJP పార్టీ వెంటిలేషన్ పై ఉంది.కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల మరియు పట్టణ కమిటీ ఏర్పాటులో సమావేశంలో.శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ జెండా కిందనే పార్టీ లైన్లోనే కడవరకు పని పనిచేయాలని పార్టీలైన్ తప్పకూడదని పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని RG గార్డెన్స్ లో నిర్వహించిన వనపర్తి మండల మరియు పట్టణ కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ఐజజ అధ్యక్షులు శివసేనరెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుంచి మరో 15 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని ప్రతిపక్షాలకు ఎలాంటి తావులేదు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో దీ=ా పార్టీ భూస్థాపితం అయిపోయిందని.దీయజూ పార్టీ ఆంధ్రాలోని చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ ఇచ్చిన సపోర్టుతో చివరి దశలో అధికారంలోకి వచ్చిందని నేడు బిజెపి పార్టీ వెంటిలేటర్ పై ఉందని అలాంటి పార్టీ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి ఒక్కరం భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేసేంతవరకు ఉశ్రమంచకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం కోసం గ్రామస్థాయి నుంచి పార్టీని పట్టిష్టపరిచేందుకు అధిష్టానం నేడు ప్రత్యేక చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే నేడు గ్రామ కమిటీలు మండల కమిటీలు అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేస్తుందని, దీంతో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు.మున్సిపల్ చైర్మన్లుగా , వైస్ చైర్మన్గా, కౌన్సిలర్లుగా, వార్డు సభ్యులుగా, సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా ,జడ్పీ చైర్పర్సన్లుగా, సింగిల్ విండో అధ్యక్షులుగా.మార్కెట్ యార్డ్ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా, డైరెక్టర్లుగా , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులుగా ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ,వ్యవసాయ అనుబంధ సంఘాల్లో బాధ్యులుగా, కాంగ్రెస్ పార్టీ పరమైన కమిటీలలో గ్రామ అధ్యక్షులుగా, మండల అధ్యక్షులుగా, బూత్ అధ్యక్షులుగా, కమిటీలోని ఇతరత్రా బాధ్యత లాంటి అనేక విభాగాల్లో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందని ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చాక ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల విలువలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.వనపర్తి పట్టణంలో 50 కోట్ల రూపాయలతో 33 వార్డుల్లో సీసీ రహదారుల నిర్మాణంబి
70 కోట్ల రూపాయలతో కరెంట్ సమస్యల పరిష్కారంబి 70 కోట్ల రూపాయలతో అమృత్ స్కీం ద్వారా తాగునీటికి సంబంధించిన ఈ విధంగా కనులను చేపట్యాం.50 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాం.200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం.250 ఒక్క రూపాయలతో 500 బెడ్ల హాస్పిటల్ నిర్మాణం.81 కోట్ల రూపాయలతో కోర్టు బిల్డింగ్ నిర్మాణం.50 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి విద్యాభ్యాసం చేసిన పాఠశాలను అధునాతనంగా నిర్మించుకోవడం.ఐటీ టవర్, బైపాస్ రోడ్డు, కేంద్రీయ విద్యాలయం, పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణం, జిల్లా పరిషత్ రోడ్ల నిర్మాణం, చర్చిలు, ఆలయాలు లాంటి అనేక వాటి అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళల అభ్యున్నతి కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆర్టీసీ బస్సుల కొనుగోలు, వడ్డీ లేని రుణాలు, మహిళా క్యాంటీన్లు, విద్యార్థులకు బట్టల తయారీ,డీజిల్ బంకులు, సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు.రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ.కేవలం వనపర్తి నియోజకవర్గంకు మాత్రమే 32వేల రేషన్ కార్డులు ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు.రైతు భరోసా, రైతు బీమా సన్న వడ్లకు బోనస్, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ లాంటి ఎన్నో పథకాలు చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే వివరించారు.ఇన్ని సంక్షేమ పథకాలు చేపట్టిన సోషల్ మీడియాలో మనం.తెచ్చుకోలేకపోతున్నామని ప్రతి ఒక్కరు సోషల్ మీడియాపై దృష్టి సారించి గవర్నమెంట్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోముందుండాలని ఎమ్మెల్యే సూచించారు.వీటితోపాటు వనపర్తి నియోజకవర్గానికి రెండు మార్కెట్ యార్డ్ లు, 7 సింగిల్ విండోలు మంజూరు చేయించి నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపే దానికి శుద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ాజూఎషె జర్మన్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ాదీజ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతియ్య, మైనార్టీ నాయకులు రహీం, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండల అధ్యక్షులు రవి కిరణ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, వనపర్తి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదల మరియు కొరతకు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.

**ఉదయం న్యూస్ ప్రతినిధి**




జీ రవికుమార్. న్యూఢిల్లీలోని పార్లమెంటు ప్రాంగణంలో అనేక ప్రతిపక్ష పార్టీల పార్లమెంటు సభ్యులు ఐక్యమై పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు మరియు దేశవ్యాప్తంగా ూా+ సిలిండర్ల కొరతను నివేదించారు.ప్రస్తుత బడ్జెట్ సమావేశాల సందర్భంగా, పెరుగుతున్న ూా+ ధర మరియు సరఫరాలో అంతరాయాలు సాధారణ కుటుంబాలపై, ముఖ్యంగా రోజువారీ అవసరాల కోసం వంట గ్యాస్పై ఆధారపడిన మహిళలు మరియు మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్నాయని ప్రతిపక్ష ఎంపీలు తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తారు.తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి. నిరసనలో తోటి ప్రతిపక్ష నాయకులతో కలిసి, పెరుగుతున్న ఇంధన ధరల కారణంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎత్తిచూపడానికి ూా+ సిలిండర్లు మరియు ప్లకార్డులను ప్రతీకాత్మకంగా ప్రదర్శించారు.ధరల పెరుగుదలను నియంత్రించడానికి, ూా+ సిలిండర్ల నిరంతర సరఫరాను నిర్ధారించడానికి మరియు ఇప్పటికే ద్రవ్యోల్బణంతో పోరాడుతున్న పౌరులకు ఉపశమనం కల్పించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు.
నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకులి మరియు దేశవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆందోళనలను తప్పక పరిష్కరించాలని, ప్రజలకు ఉపశమనం అందించే వరకు ప్రతిపక్షం పార్లమెంటు లోపల మరియు వెలుపల ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉంటుందని ఎంపీ డాక్టర్ మల్లు రవిలి పిలిపించారు

# భారత పార్లమెంట్ నుండి జపాన్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూపుకు ఎన్నికైనా..నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ మల్లు రవి.

**ఉదయం న్యూస్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గౌరవనీయులు డాక్టర్ మల్లు రవి.
18వ లోకసభ కాలానికి జపాన్ పార్లమెంట్లో పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ ఏర్పాటు చేయబడినందున గౌరవనీయులైన లోకసభ స్పీకర్ ఓం బిర్లా గారు సమర్థులైన మన ఎంపీ మల్లు రవిని భారతదేశం జపాన్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యులుగా నామినేట్ అయినందుకు మల్లు రవి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న



# రాజమండ్రిలో మార్చి 16, 17వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి 6వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలు కరపత్రాలు విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మగురుడు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లప్ప,శివకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చిందని ఇప్పటికీ ఒక్క వాగ్దానం కూడా అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు 12వ పిఆర్సి ఇంకా అమలు చేయలేదని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను క్రమక్రమంగా రెగ్యులర్ చేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన లోకేష్ మాట మర్చిపోయారని ఆయన పేర్కొన్నారు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ అమరావతికి పరిమితం అయ్యారని మున్సిపల్ కార్మికుల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని తెలిపారు గత మూడు సంవత్సరాలగా మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్ గ్లౌజెస్ సబ్బు నూనె లాంటి కనీస సౌకర్యాలు తీర్చడంలో ఈ కూటమి ప్రభుత్వం ఫెయిల్ అయిందని మధు పేర్కొన్నారు అన్ని ప్రాంతాల్లో జనాభా పెరుగుతున్న దానికి తగ్గట్టుగా సిబ్బందిని పెంచడం లేదని మధు తెలిపారు కమిషనర్ నుండి మంత్రి వరకు నగరం పట్టణం శుభ్రంగా ఉండాలని రోడ్లు బాగుండాలని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నారే తప్ప ఆ పని చేసే పారిశుద్ధ్య కార్మికుల బతుకులు మాత్రం ఎవరు పట్టించుకోవడం లేదని ఎద్దావ చేశారు ఈ మహాసభలు చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో జరుగుతున్నాయని రాబోయే భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభలు వేదికగా మారనున్నాయని తెలిపారు స్పెషల్ శానిటేషన్ పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా శతమాతమవుతున్నారని ఆయన పేర్కొన్నారు ఆప్కాస్ కార్మికులను వెంటనే పర్మిట్ చేయాలని
వీరికి నెలకు 30000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు పర్మెంట్ కార్మికులకు డీఏ బకాయిలను చెల్లించాలని సరడంఆర్ లివ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు



# అభివృద్ధి విద్య ప్రజా సేవ... మూడు కార్యక్రమాల్లో పాల్గొన్న మన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ గారు.

**ఉదయం న్యూస్ మా ప్రతినిధి కోసిగి :--**

ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు పాల్గొన్నారు. ఎలక్ట్రిక్ వాహనం ప్రారంభం కార్యక్రమంకోసిగి పట్టణంలోని అరివిలి వీరేష్ ఆధ్వర్యంలో హీరో షోరూంలో నూతన ఎలక్ట్రిక్ వాహనాన్ని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారి చేతుల మీదుగా ఘనంగా లాంచ్ చేయించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భవిష్యత్తుకు అవసరమని అన్నారుఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలుఏపీ మోడల్ స్కూల్ వార్షిక దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని దీపప్రజ్వలన చేసి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన ప్రదర్శనలు (ూాఅఅఋశ్రీ ఋఎ కార్యక్రమాలు)ను వీక్షించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారువివాహ వేడుకలోఅనంతరం కోసిగి పట్టణంలో టీడీపీ వీరాభిమాని స్వర్గీయ గణపతి అన్న గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముత్తురెడ్డి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి,సురేష్ నాయుడు,వక్రని వెంకటేష్, మాణిక్యరాజు, కోసిగియ్య, సాతనూరుకోసిగయ్య, సొట్టయ్య,అరివిలి వీరేష్,గాలం వీరేష్,పోతుల వీరారెడ్డి,నెలకోసిగి పంపా పాఠశాల చైర్మన్స్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

**మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ**

**రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ**

**విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా**

**స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు**

**ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా**



న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదని అమిత్ షా అన్నారు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. స్పీకర్ స్థానం దిశగా ప్రతిపక్షసభ్యులు పేపర్లు విసిరారు. అందరూ లోక్‌సభ నిబంధనలు పాటించాలి. సభలో ఎలా మాట్లాడాలో థరూర్ నేర్పించాలి. కాంగ్రెస్ నేతలకు థరూర్ ఎందుకు హిత బోధ చేయరని అన్నారు. కాంగ్రెస్ నిబంధనలు పార్లమెంటును నడపజాలవు. తప్పులు సరిదిద్దుకొనేందుకు ప్రతిపక్షాలకు అవకాశం వచ్చిందని అమిత్ షా అన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపరచడమే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. 'స్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

## విపక్ష నేతకే మాట్లాడే అవకాశం ఇవ్వరా ?

### లోక్‌సభ చర్చలో ఎంపి మల్లు రవి

న్యూఢిల్లీ:లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తీరుపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం న్యూఢిల్లీలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా లోక్ సభలో ఎంపీ మల్లు రవి మాట్లాడారు. పార్లమెంట్ సంస్థలు పార్టీల రాజకీయాలను మించి ఉండాలని అభిప్రాయపడ్డారు. సభలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వ లేదని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల స్వరాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.స్పీకర్ పదవి రాజకీయాలకు అతీతంగా ఉండాలని ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి వ్యాఖ్యానించారు. మహిళా ఎంపీలపై స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. మహిళా ఎంపీల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ ఎంపీ మల్లు రవి విమర్శించారు. ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలపై ఉన్న సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు లేవనెత్తినందుకే సదరు ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలను ఎంపీ మల్లు రవి ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటూ పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 14ను బ్లాక్ డే అనడం తప్పు అంటూ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిసంశన

### తృణమూల్ కాంగ్రెస్ తీర్మానం..180 మంది సంతకాలు

న్యూఢిలీ: పార్లమెంటు రెండో దఫా బడ్జెట్ సమావేశాలు మరోసారి వేడెక్కనున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టనుంది. విపక్ష 'ఇండియా' కూటమికి చెందిన 180 మంది ఎంపీలు ఇందుకు సంబంధించిన నోటీసుపై సంతకాలు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీరిలో 120 మంది లోక్‌సభ ఎంపీలు, 60 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.ప్రతిపాదిత అభిశంసన తీర్మానంలో సీఈసీపై తృణమూల్ కాంగ్రెస్ పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగించుకోకుండా చేశారనేది ఆయనపై మెదటి ఆరోపణ. మార్చి 10వ తేదీన సమావేశమయ్యేందుకు ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన టీఎంసీ నేతల పట్ల సీఈసీ అనుచితంగా ప్రవర్తించారనేది రెండో ఆరోపణ. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేశారనేది మూడో ఆరోపణ. అభిశంసన తీర్మానాన్ని ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టాలని, ఈనెల 12న కానీ, 13న కానీ నోటీసు విపక్ష కూటమి తీర్మానాన్ని ఆమోదించినట్లయితే అభిశంసన ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కొంటున్న తొలి సీఈసీ కూడా జ్ఞానేశ్ కుమార్ అవుతారు. 1990లో అప్పటి సీఈసీ టీఎన్ శేషన్, 2006లో నవీన్ చావ్లాపై అభిశంసన తీర్మానం పెట్టాలనే చర్చలు జరిగినప్పటికీ అవి కార్యరూపంలోకి రాలేదు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన తరుణంలో హడావిడిగా పశ్చిమబెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను చేపట్టడాన్ని మొదట్నించీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారు. ఓటర్ల జాబితా రివిజన్ పక్రియలో తీవ్రమైన అవకతవకలు జరిగాయంటూ ఈసీకి ఈవారం మొదట్లో టీఎంసీ లేఖ రాసింది. లక్షలాది మంది అర్హులైన ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగించారని సీఎం ఆరోపించారు. ఎస్ఆర్ఐ పక్రియ పూర్తి చేసిన అనంతరం ఓటర్ల తుది

జాబితాను ఫిబ్రవరి 28న ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. 5,46,053 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై మమతా బెనర్జీ నిరసనలకు దిగారు. కాగా, సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో 100 మంది ఎంపీలు, రాజ్యసభలో 50 మంది ఎంపీలు సంతకాలు చేయాలి. ఉభయసభల్లో ఎక్కడైనా తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు. సీఈసీ అభిశంసన విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల అభిశంసనకు అనుసరించే పద్ధతినే పాటిస్తారు. అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ కానీ, రాజ్యసభ చైర్మన్ కానీ తొలుత పరిశీలిస్తారు. ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తారు. ఆరోపణలను నిజమని కమిటీ నిర్ధారిస్తే అభిశంసన తీర్మానంపై ఉభయ సభల్లో ఓటింగ్ జరుపుతారు. ఓటింగ్‌కు హాజరయ్యే ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది తీర్మానాన్ని బలపరచాలి. తీర్మానం ఆమోదం పొందితే సీఈసీని పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేస్తారు.

## ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

### 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

లాస్ ఏంజిల్స్: ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు.98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

## తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ సెక్టార్ పాలసీ-2047 కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక మహిళలకు ఆరోగ్య పరీక్షలు

హైదరాబాద్:రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలులో అలసత్వం వహించవద్దని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన ఈ బృహత్తర కార్యక్రమ పురోగతి, అమలు తీరుపై బుధవారం ఆయన సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈఓ ఉదయ్ కుమార్ పాల్గొనగా.. సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ సహా అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. టెస్టుల కోసం గ్రామాల నుంచి మహిళలను హాస్పిటల్స్‌కు తీసుకురావడానికి, పరీక్షల అనంతరం వారిని తిరిగి సురక్షితంగా ఇళ్ల వద్ద దింపడానికి వాహనాలను సమకూర్చాలని సెర్ప్ అధికారులకు సూచించారు. హాస్పిటల్స్‌లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎక్కువసేపు వేచి ఉండే అవసరం లేకుండా అవసరమైన మేర డాక్టర్లు, సిబ్బందిని అందుబాటులోకి ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచించారు.

## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

వాషింగ్టన్:: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని

తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హార్ముజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

### ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్,పలు నౌకలు ధ్వంసం


టెహ్రాన్: చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది.ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

## 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి


తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు




# నెట్టింట రామాయణం ఫోటోలు

## అవి నకిలీవంటూ చిత్రబృందం కామెంట్

భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఫొటో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెట్స్ నుంచి రాముడిగా నటిస్తున్న రణబీర్‌తో పాటు సీతగా నటిస్తున్న సాయి పల్లవిల ఫొటోలు లీక్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ.. ఆ ఫొటోలు నకిలివని.. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన ఫేస్-స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' సీరియల్‌లోని స్టిల్స్‌ను తీసుకుని, అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు ఎడిట్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది. నితీష్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవితో పాటు రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో మొదటి భాగం 2026 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండగా అధికారిక పోస్టర్లు త్వరలోనే విడుదల కానున్నాయి.




# ప్రభాస్ స్పిరిట్ కోసం అభిమానుల ఎదురుచూపు

యాక్షన్ డ్రామాతో పోటీ లవ సెంటిమెంట్స్ రాజాసాబ్ డిజాస్టర్‌తో ఇప్పుడు ప్రభాస్ అభిమానులు ఆయన తదుపరి సినిమా స్పిరిట్ కోసం తెగ ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్‌లలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్ అభిమానుల అంచనాలకు తగ్గట్లుగా రూపొందించడంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి తృప్తి దిమ్రి నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ప్రస్తుత షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ జరుగుతుండగా, అది పూర్తయ్యిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేయాలని చిత్రబృందం ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఈ సాంగ్‌లో ప్రభాస్ మాస్ స్టెప్స్‌తో పాటు తృప్తి దిమ్రి గ్లామర్ కూడా హైలైట్‌గా ఉండనుందని చెబుతున్నారు. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో ఈ పాటను తెరకెక్కించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక 'స్పిరిట్' సినిమా మొత్తంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ప్రభాస్ లుక్ పూర్తిగా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉండటంతో అభిమానుల్లో ఈ సినిమాపై హైప్ మరింత పెరిగింది. కథలోని ఎమోషన్, యాక్షన్‌కు తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని సమాచారం. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను టి-సిరీస్‌తో పాటు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే, 'స్పిరిట్' మెయిన్ కాన్సెప్ట్ పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన స్టైల్‌కు తగ్గట్టుగా రియలిస్టిక్ యాక్షన్‌తో పాటు గట్టి ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఈ సినిమాలో చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది.



# రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ

## దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ

రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.





# సుస్మిత బర్త్‌డే...చిరు ఎమోషనల్ పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పుడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టినరోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు. నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో బాధ్యతాయుతమైన, హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.



# దివ్యాంగురాలికి పుష్ప అండ

**జీవితాంతం నెలకు రూ. 7,500 సాయం ప్రకటన**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత నెల 28న జరిగిన బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన మానసిక దివ్యాంగురాలు కడింపల్లి దుర్గ దీనస్థితి సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ హృదయ విదారక గాథపై స్పందించిన టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ఆమెకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. దుర్గ పోషణ కోసం తన వంతు సహాయంగా జీవితాంతం ప్రతి నెలా రూ. 7,500 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. బన్నీ వాసు పర్యవేక్షణలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా దుర్గ నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న ఒక దివ్యాంగురాలికి అండగా నిలిచి అల్లు అర్జున్ తన గొప్ప మనసును చాటుకోవడంతో అభిమానులు మరియు స్థానికులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# గోపీచంద్ మూవీలో రీతూవర్మ

హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు .పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.